వారం రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయాలి

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

ఆర్జాలబావిలో నిర్వాహకులు, రైతులతో మాట్లాడుతున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 18: వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని, వర్ష సూచనలు ఉండడంతో టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు సూచించారు. ఆర్జాలబావిలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. రైతులు శ్రేయస్సు కోసం సెంటర్‌లో టెంట్, తాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేయడంపై సెంటర్ నిర్వాహకులను అభినందించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాగ్ చేయబడిన మిల్లుకి పంపించాలని కోరారు. జిల్లాలో 370 సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 20,193 మంది రైతుల వద్ద నుంచి 14,3846 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు రవాణా చేసినట్లు చెప్పారు. రూ.99.76 కోట్లు డబ్బులను రైతుల ఎకౌంట్లలో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఆయన వెంట డీఎం నాగేశ్వర్‌రావు, ఆర్ఐ లింగస్వామి, రమాదేవి, సెంటర్ ఇన్‌చార్జి బొడ్డుపల్లి శ్రీను, రైతులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి: డీపీఎం మోహన్‌రెడ్డి

కట్టంగూర్: ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని డీపీఎం మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఈదులూరు, మునుకుంట్ల, పరడ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన సందర్శించి అధికారులు, రైతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంటా వేసిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించి వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలన్నారు. కేంద్రాల్లో గోనె సంచులు, పట్టాలు అందుబాటులో ఉంచి రైతులకు సరిపడా సౌకర్యాలను కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏపీఎం కస్పరాజు సైదులు, సీసీ మల్లేశ్వరి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సిబ్బంది ఉన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సత్యప్రభ

త్రిపురారం, ఏప్రిల్ 18: జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండల కేంద్రంలోని చెరువులో మట్టి తవ్వుతున్న పనులను ఎంపీడీఓ సత్యప్రభ గురువారం పరిశీలించారు. కూలీలకు నీటి వసతి, నీడ వసతి ఏర్పాటు చేసుకోవాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సమయానుకూలంగా పనులు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది, ఉపాధి హామీ కూలీలకు అందుబాటులో ఉండాలని ఆమె తెలిపారు. అనంతరం మస్టర్లలో పేర్లు తనిఖీ చేసి వేసవికాలంలో తగు కూలీ వచ్చే విధంగా చూసుకోవాలని టీఏలకు తెలిపారు. ఆమె వెంట ఎంపీఓ రాజేంద్రకుమార్, టీఏ బాలరాజు, ఎఫ్ఏ వెంకన్న ఉన్నారు.

మెప్మా డైరెక్టర్‌పై మహిళా సంఘాల ఆగ్రహం

- రుణాలు ఇస్తామని పిలిపించి, ఓటింగ్ శాతం పెంపుపై అవగాహన కల్పించారని ఆవేదన

అసహనంతో సమావేశం మధ్యలో నుంచి వెళ్లిపోతున్న మహిళలు

నందికొండ, ఏప్రిల్ 18 : మహిళ సంఘాలకు రుణాలు ఇస్తారు, రుణాల మాఫీపై మాట్లాడుతారు, కలెక్టర్ వస్తారని చెప్పి ఉదయం నుంచి ఎండలో పడిగాపులు కాయించి మాకు ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారా అని మహిళా సంఘాల మహిళలు మెప్మా డైరెక్టర్ కరుణాకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నందికొండలో పైలాన్‌కాలనీలోని బస్టాండ్‌లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి మహిళలను రప్పించడానికి వారికి రుణాలపై సమావేశం అని చెప్పి మహిళా సంఘాల లీడర్లతో చెప్పించి మహిళలను సమావేశానికి పిలిపించారు. ఉదయం వచ్చిన మహిళలు 11 గంటల వరకు ఎండలో సమావేశం కోసం పడిగాపులు కాశారు. సమావేశానికి హాజరైన మెప్మా డైరెక్టర్ కరుణాకర్ ఓటర్ల ఓటింగ్ శాతం పెంచుకోవడం, ఓటింగ్ సద్వినియోగం చేసుకోవడంపై మాట్లాడుతుండగా మహిళలు లేచి మమ్మల్ని ఎందుకు పిలిచారు. ఏ మీటింగ్ పెడుతున్నారని అసహనాన్ని వ్యక్తం చేస్తూ సమావేశం జరుగుతుండగానే లేచి వెళ్లిపోయారు. తర్వాత కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతారు అని చెప్పినా మహిళలు ఎవరు పట్టించుకోలేదు.

శాలిగౌరారంలో యాదగిరిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు, నాయకులు

స్వాతంత్ర్య సమరయోధుడు యాదగిరిరెడ్డికి నివాళి

శాలిగౌరారం, ఏప్రిల్ 18: మండలంలోని రామగిరి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు చామల యాదగిరిరెడ్డి వర్ధంతిని గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంక టరమణారెడ్డి, చామల మహేందర్ రెడ్డి, బండపెల్లి కొమరయ్యగౌడ్, ఆకుల శ్రీను, లోడంగి మహేశ్, బొల్లికొండ గణేశ్, జితేందర్‌రెడ్డి, నిమ్మల వీరస్వామి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
★నేను, విజయ్ కుమార్ బోయినపల్లి S/o. శేషగిరి రావు బోయినపల్లి, ఫ్లాట్ నెం: 305, శ్రీసాయి రెసిడెన్సీ, GK హాస్పిటల్ దగ్గర, నల్గొండ, తెలంగాణ. అన్ని భవిష్యత్తు ప్రయోజనాల కోసం నా పేరును విజయ్ కుమార్ బోయినపల్లిగా మార్చుకున్నాను.
NT-00377

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్గొండ.
నల్గొండ: 9182777626 | నల్గొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

ప్రభుత్వ దవాఖానలో వైద్యాధికారి ఇష్టారాజ్యం..!

- నిబంధనలకు విరుద్ధంగా గత ఒప్పందానికి ఎగనామం
- ప్రభుత్వ సొమ్ము దొచుకునేందుకు వైద్యాధికారి ప్లాన్
- ఎన్నికల కోడ్ ఉన్నా కొత్తగా కొటేషన్లు
- కొటేషన్‌దారులు లేకుండానే సీల్డ్ కవర్ ఓపెన్

నీలగిరి, ఏప్రిల్ 18 : నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో ఓ వైద్యాధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలోని జరిగిన ఒప్పందాలకు తిలోదకాలకు ఇచ్చి తనకు అనుకూలంగా వారికి టెస్ట్ బాధ్యతలు అప్పగించారు.

నల్లగొండ ప్రభుత్వ జనరల్ దవాఖానకు వచ్చే గుండె సంబంధిత రోగుల టెస్టులు చేసేందుకు సరిపడా టెక్నాలజీ మిషన్లు లేవు. దాంతో నల్లగొండలో ఉన్న ప్రైవేట్ గుండె దవాఖానకు సంబంధించిన వైద్యులతో ఏడాది పాటు ప్రభుత్వ దవాఖాన ఉన్నతాధికారులు ఎంఓయూ చేసుకున్నారు. కాలపరిమితి ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఉన్నది. కానీ ఆర్ఎంఓగా బాధ్యతలు చేపట్టిన సదరు డాక్టర్ తన స్నేహితురాలి కొడుకు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రికి ఈ టెస్టుల అగ్రిమెంట్‌ను ఇచ్చేందుకు నిర్ణయించింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి కొత్త నిర్ణయాలు తీసుకోవద్దు. కానీ ఆమె తన పలుకుబడిని ఉపయోగించి కొటేషన్ పద్ధతిని తీసుకొచ్చింది. ఎలాంటి నోటీసులు లేకుండా కాల పరిమితి మించిపోకుండా పట్టణంలోని గుండె సంబంధిత ఆస్పత్రుల్లో టెస్టులు చేసేందుకు కొటేషన్ ఇవ్వాలని పట్టణంలోని పలు ఆస్పత్రులకు లేఖలు రాసింది. దాంతో పట్టణంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఆస్పత్రి యాజమాన్యం ఎలాంటి పొరపాట్లు చేయకున్నా ఎందుకు కోటేషన్ ఇస్తున్నారని అడిగినా సమాధానం చెప్పలేదు. గైడ్‌లైన్స్ పాటించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. దాంతో చేసేదీ లేక వారితో పాటు మరో రెండు ఆస్పత్రులు కూడా కొటేషన్లు అందజేశారు. కోటేషన్ వేసిన షీల్డ్ కవర్స్ కొటేషన్‌దారుల ముందు తెరిచి నెగోషియేషన్ నిర్వహిస్తే వారు ఇచ్చే బ్రిడ్జి అమౌంట్‌తో పాటు మరింత తక్కువ ధరకు టెస్టులు చేసేందుకు వీలుంటుంది. కానీ మూడు ఆస్పత్రుల నుంచి సీల్డ్ కవర్లు తీసుకున్న సదరు అధికారి ఇష్టానుసారంగా ఓపెన్ చేసి తన స్నేహితురాలి కొడుకు నిర్వహించే ఆస్పత్రి బ్రిడ్జి రేట్ తక్కువగా ఉన్నదని వారికి కేటాయించింది. మిగిలిన వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అంతేకాకుండా కొన్నేళ్లుగా నల్లగొండ జిల్లా కేంద్ర దవాఖానలో పలు వురు డాక్టర్లు వైద్య విధాన పరిషత్ విభాగంలో పనిచేస్తున్నారు.

నిబంధనలకు అనుగుణంగానే కొటేషన్లు

ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే గుండె రోగులకు 2డీ ఎకో టెస్టులు చేసేందుకు ప్రైవేట్ ఆస్పత్రి వారిని కొటేషన్లు ఇవ్వాలని కోరాం. మూడు ఆస్పత్రుల నుంచి కొటేషన్లు వచ్చాయి. వాటిలో బ్రిడ్జి ఏమౌంట్ ఇచ్చిన వారిని ఎంపిక చేసి కలెక్టర్‌కు నివేదిక సమర్పించాం. ఇందులో ఎలాంటి పొరపాట్లు జరుగలేదు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలో దాదాపుగా వైద్య విధాన పరిషత్ అధికారులే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వీరిని వేరు చేసి జీఓ ప్రభుత్వం ఇవ్వలేదు. కాబట్టే ఇక్కడ వారి సేవలు వినియోగించుకుంటున్నాం.

– డాక్టర్ నిత్యానందం
సూపరింటెండెంట్, ప్రభుత్వ మెడికల్ ఆస్పత్రి, నల్లగొండ

మర్రిగూడ ఇన్‌చార్జి ఎంపీపీగా కట్కూరి వెంకటేశ్ గౌడ్

వెంకటేశ్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

మర్రిగూడ, ఏప్రిల్ 18: మండల ఇన్‌చార్జి ఎంపీపీగా కట్కూరి వెంకటేశ్ గౌడ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 30న ఎంపీపీ మెండు మోహన్ రెడ్డిపై అవిశ్వాసం నెగ్గడంతో జిల్లా అధికారులు వైస్ ఎంపీపీకి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి ప్రజాప్రతినిధులు ఎంపీపీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్,ఎంపీటీసీలు నేనావత్ బంతిలాల్, ఊరి పక్క సరితానగేశ్, శిలువేరు విష్ణు, తాజా మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, సహకార సంఘం చైర్మన్లు పందుల యాద య్య,బాలం నర్సింహా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట కూరి శంకర్ యాదవ్, నాయకులు చెర్కు లింగం గౌడ్,అయిలీ లక్ష్మీనర్సింహ,మేకల గోవర్ధన్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

చండూరు ఇన్‌చార్జి ఎంపీపీగా గీతా శ్రీనివాస్

చండూరు, ఏప్రిల్ 18: చండూరు వైస్ ఎంపీపీ అవ్వారి గీతా శ్రీనివాస్ ఇన్‌చార్జి ఎంపీపీగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ అధికారులు, పై అధికారుల ఉత్తర్వుల మేరకు బాధ్యతలను అప్పగించారు. ఈనెల 1న పల్లె కల్యాణ్‌రవికుమార్ పై అవిశ్వాసం నెగ్గడంతో ఎంపీపీ స్థానం ఖాళీ అయింది. ఈ సందర్భంగా ఉడతలపల్లి ఎంపీటీసీ కావలి మంగమ్మా ప్రసాద్, గట్టుప్పల్ మాజీ ఎంపీటీసీ బండారు చంద్రయ్య, పున్న కిశోర్, చెరుపల్లి కృష్ణ, పున్న ఆనంద్, చిలువేరు అయోధ్య, జూలూరు పురుషోత్తం తదితరులు ఆమెను సన్మానించారు. వైస్ ఎంపీపీగా నియామకమైన కొద్ది రోజులకే ఎంపీపీగా బాధ్యతలు చేపట్టడంపై స్వగ్రామమైన గట్టుప్పల వాసులు పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

దాతృత్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాగిజావ పంపిణీ

రాగిజావ పంపిణీ చేస్తున్న బాలకృష్ణ

హాలియా, ఏప్రిల్ 18 : దాతృత్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాగిజావ పంపిణీని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పేలపూడి బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగిజావ ఆరోగ్యానికి ఎంతో మేలు అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సభ్యులు వడ్డె సతీశ్‌రెడ్డి, బండి రమేశ్, మల్లి కార్జున్, సీకే యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి కూలర్ల బహూకరణ

కూలర్లు అందజేస్తున్న రంగారావు

మిర్యాలగూడ టౌన్,ఏప్రిల్ 18: మిర్యాలగూడ బాపూజీ నగర్‌లో ఉన్న ఫెయిత్ బంజారా అనాథాశ్రమానికి పట్టణానికి చెందిన న్యాయవాది తడకమళ్ల రామ రంగారావు రెండు ఎయిర్‌కూలర్లు బహూకరించారు.గురువారం తన మనవరాళ్లు వేదక్షశ్రీవత్సల,నందిత శ్రీచైత్రల పుట్టినరోజు సందర్భంగా కూలర్లు బహూకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలోఆశ్రమ నిర్వాహకుడు హన్యా నాయక్, రమాబాయి, గార్ల పాటి ఉదయ్‌కిరణ్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న ఏజెంట్లు

చిట్యాల, ఏప్రిల్ 18 : వెల్మినేడు గ్రామానికి చెందిన అంత టి వెంకటరమణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అంతటి వారి కుల సంఘం తరుపున నిర్వహిస్తున్న చిట్టీ నుంచి అతని భార్య పద్మకు రూ. 20 వేల ఆర్థిక సాయం గురువారం అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఈ చిట్టీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏజెంట్లు అంతటి శ్రీహరి, అంతటి శ్రీ ను, సభ్యులు అంతటి స్వామి, ఆది మల్లేశ్, నర్సింహ, అంజయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీ డే

అవగాహన కల్పిస్తున్న టీచర్లు

చిట్యాల, ఏప్రిల్ 18 : చిట్యాలలోని అంగన్‌వాడీ– 2 కేంద్రంలో గురువారం ఈసీ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్య పోషకాహారంపై గర్భిణులు బాలింతలకు అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించి, ఆరోగ్యం గురించి సలహాలు, సూచనలు చేశారు. ప్రీ స్కూల్ పిల్లలకు బుక్స్ ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం స్వరాజ్యం, ఆశ కార్యకర్తలు లత,భాగ్య, నిర్మల, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

25 నుంచి వేసవి శిక్షణ శిబిరం

రామగిరి, ఏప్రిల్ 18 : జిల్లా బాలభవన్, నాగార్జునసాగర్ బాల కేంద్రం ఆధ్వర్యంలో బాలబాలికలకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు డీఈఓ భిక్షపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి జూన్ 6 వరకు ప్రతి రోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గం టల వరకు శాస్త్రీయ నృత్యం, చిత్రలేఖనం, కుట్లు, అల్లికలు, జానపద నృత్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9440440939, 944 1660 881నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఏఎమ్మార్పీకి నీటి విడుదల నిలిపివేత

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 18 : ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు గురువారం నీటి విడుదలను నిలిపివేశారు. జిల్లా తాగునీటి అవసరాల కోసం ఈ నెల 1న నీటిని విడుదల చేయగా.. ఇప్పటి వరకు ఒక టీఎంసీ నీటిని ఉదయ సముద్రానికి తరలించారు. ప్రస్తుతం రెండు మోటార్ల ద్వారా 800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఇందులో జంట నగరాలకు 520 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 45, పెండ్లిపాకల డిస్ట్రిబ్యూటరీ – 7కు 70క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది.

నేడు శాలిగౌరారంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

- హాజరుకానున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

శాలిగౌరారం, ఏప్రిల్ 18 :ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్, మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. సాయంత్రం నాలుగు గంటలకు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రచారం నిర్వహించనున్న నేపథ్యంలో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

జగదీశ్‌రెడ్డిని విమర్శించే స్థాయి రాజ్‌గోపాల్‌రెడ్డికి లేదు : వెంకన్న

శాలిగౌరారం, ఏప్రిల్ 18: ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని విమర్శించే స్థాయి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డికి లేదని బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు మహేశ్వరం వెంకన్న గురువారం ఒక ప్రకటనలో అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు.

హాలియా పోలీస్ స్టేషన్ తనిఖీ

హాలియా, ఏప్రిల్ 18 : హాలియా పోలీస్‌స్టేషన్‌ను మిర్యాలగూడెం డీఎస్పీ రాజశేఖర్‌రాజు గురువారం సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శాంతిభద్రతల సమ స్య తలెత్తకుండా పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తపై తగు సూచనలు చేశారు. హాలియా సీఐ జనార్దన్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నకిరేకల్, ఏప్రిల్ 18 : నకిరేకల్ పట్టణంలో ఏవీఎం పాఠశాల 1990–91 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వేసవి దాహార్తిని తీర్చుకునేందుకు చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, ఏవీఎం విద్యా సంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

భాస్కర్‌రావుపై ఆరోపణ చేసి అబాసుపాలు కావద్దు

- బీఆర్ఎస్ నాయకులు హాతీరాంనాయక్, వీరకోటిరెడ్డి

మిర్యాలగూడ, ఏప్రిల్ 18 : మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును విమర్శించే స్థాయి స్కైలాబ్ నాయక్‌కు లేదని దామరచర్ల జడ్పీటీసీ ఆంగోతు లలితాహాతీరాంనాయక్, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీనాయక్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వీరకోటిరెడ్డి అన్నారు. ఇటీవల మిర్యాలగూడలో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల సమావేశంలో స్కైలాబ్‌నాయక్ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. భాస్కర్‌రావు పదేండ్లుగా ఎమ్మెల్యేగా మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేసింది కండ్ల ముందు కనపడుతుందన్నారు. ఊసరవెల్లి రంగులు మార్చినట్లు పార్టీలు మారి ఎవరి మెప్పు కోసమో అనుచిత వ్యాఖ్యలు చేస్తే మున్ముందు అబాసుపాలు కాక తప్పదని హెచ్చరించారు. స్కైలాబ్‌నాయక్ బీఆర్ఎస్‌లో ఉండి పదవులు అనుభవించి సుమారు రూ.4 కోట్లకు పైగా తన గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు అభివృద్ధి పనులు మంజూరు చేయించుకున్నా రని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన బంజారా భవనానికి స్కైలాబ్‌నాయక్ తండ్రి మాజీ ఎమ్మెల్యే రాగ్యానాయక్ పేరు పెట్టి వారి కుటుంబాన్ని గౌరవించిన భాస్కర్‌రావును విమర్శించడం సరైంది కాదన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బైరం సంపత్, రవీందర్‌నాయక్, శ్రీను నాయక్, పున్నానాయక్, పాచ్యనాయక్, ప్రకాశ్‌నాయక్, సచిన్‌నాయక్, కుర్ర శ్రీనునాయక్, వీరనాయక్, ఫయాజ్, కొండల్ పాల్గొన్నారు.

ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్‌పై విజయం

- ప్రముఖ ఆంకాలజిస్ట్ హరీశ్ కంచర్ల

కల్పిస్తున్న డాక్టర్ హరీశ్ కంచర్ల

మిర్యాలగూడ, ఏప్రిల్ 18: క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే సులువుగా జయించవచ్చని క్యాన్సర్ నివారణకు నేడు ఆధునీక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని సోమాజిగూడ యశోద ఆసుపత్రి ఆంకాలజిస్టు, హెమటాలజిస్ట్ హరీశ్ కంచర్ల అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన క్యాన్సర్ నివారణపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే అధికంగా ఆకు కూరలు, కాయగూరలు, పండ్లు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని సూచించారు. ధూమపానం, మద్యపానం చేయకూడదని పేర్కొన్నారు. సమావేశంలో సోమాజిగూడ యశోద ఆసుపత్రి మేనేజర్ పరమేశ్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాశ్, డాక్టర్ బాలాజీ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గీతాయజ్ఞం

రామకోటి స్థూపంలో అన్నదానం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

రామగిరి, ఏప్రిల్ 18: నల్లగొండ బీట్ మార్కెట్‌లోని రామకోటి స్థూప ఆలయంలో గురువారం గీతా యజ్ఞం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతోనే మా నసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కన్వీనర్ పారేపల్లి శ్రీనివాస్, తేలుకుంట్ల శ్రీనివాస్, సోమవరపు రాజేశ్వరావు, గుడిపాటి సత్యనారాయణ, బండారు వెంకన్న, వనమా మనోహర్, నాళ్ల వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులోని తిరుమల థియేటర్ సమీపంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు.

భద్రాద్రి రామయ్య తలంబ్రాల బుకింగ్ గడువు పెంపు

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్ 18 : భద్రాద్రి సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను బుకింగ్ అవకాశం ఈనెల 17న ముగిసింది. దానిని ఈనెల 25 వరకు పొడిగిస్తున్నట్లు మిర్యాలగూడ ఆర్టీసీ డీఎం పాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల భక్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ లో రూ. 151 చెల్లించి బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చే